# పెంచిన ప్రేమే పెడదోవకు దారి



'సవప్నశ్రీ'

"స్టీకిమ్మడిపోను - నా కొడుకు లేడని నీ యిష్టం వచ్చిన కూరలు వండెకుతున్నావటే...? ఏమైతా... కడుపులో కెళ్ళాలా" అంటూ కోపలు చిట్టమ్మపై మండిపడింది శాంతమ్మ.

"ఎప్పుడూ ముద్దా ముక్కేనా ... మీంజూరు మెరిసిపోయిన యింకా చిట్టమ్మైన తిళ్ళే కావాలి' అని యీసడించుకుంటూ లేచింది చిట్టమ్మ. భోజనాలు ముగిశాయి ఎప్పుడు చుట్టాలతో కళకళలాడే యింటికి యీరోజు ఎవరూ రాలేదేం చెప్మా? ... ఓహో! వారికి నాత తెలుసేమో ..యీరోజు శుక్రవారము కదూ! నవ్వు అప్పడాలు తప్ప యింకేమి దొరకవని. ఈ దినం వస్తానని ఉత్తరం వ్రాసిన చిన్నత్తకూడ రాలేదే?...అని ఆలోచిస్తూ ఇద్దరు మనుషులకు సరిపడే అన్నం కూరలు రిఫ్రిజిరేటర్‌లో పెట్టింది చిట్టమ్మ.

వారపత్రికలో కార్టూన్ చూచి సంతోషిస్తున్న చిట్టమ్మ కాలింగ్ బెల్ మ్రోగడంతో టైమ్ మూడు అయిందని గమనించింది. నాలుగడుగుల్లో వెళ్ళి గేటుతీసింది. అలసి సొలసిన శరీరంతో సూట్‌కేస్ పట్టుకుని గుమ్మంలో నిలబడివున్న సుందరమ్మను చూచి - "ఎంటత్తయ్యా! ఇంత ఆలస్యంగా వచ్చారు? బాగా అలసిపోయారు ... లెటర్‌లో 12.30 గంటలకు వస్తానని వ్రాసారుకదా" అని అడుగుతూ సూట్‌కేస్ అందుకుని సాదరంగా ఆహ్వానించింది చిట్టమ్మ. సుందరమ్మ గారంటే ఎంతో భక్తి శ్రద్ధలు ప్రేమాభిమానములు చూపిస్తుంది చిట్టమ్మ. ఒక విధంగా చిట్టమ్మకు ఆమె గురువు - వివిధ రకాల వంటకాలకు, మర్యాదలు నేర్పటలో - చదువుకున్నను సంస్కారణ వంతురాలుగ చేయుటలో ఆమెచేసిన కృషికి తను జీవితాంతం ఋణపడి వుంది" అని అతిమర్యాదగా ప్రవర్తిస్తుంది చిట్టమ్మ.

కాలకృత్యాలు తీర్చుకొని ప్రయాణ బడలికతో సోఫాలో జారబడ్డారు సుందరమ్మగారు. "అత్తయ్యా! భోంచేద్దురూ ... రండి ... ఇప్పటికే కాలాతీతమైంది" అని త్రితి మాలుతూ చెయ్యిపట్టుకుని లేవదీసింది చిట్టమ్మ. తినలేనమ్మ! ఆకలి చచ్చిపోయింది. మాయదారి తుఫాను విశాఖపట్నం (పట్టణం) వైపు మంచి జోరుగా ఉందట. అందువల్ల ఎక్స్‌ప్రెస్ ట్రయిన్‌లు నడవటంలేదు వేరే గత్యంతరంలేక పాసింజర్ ట్రయిన్‌లో వచ్చాను. రాత్రికైనా విజయవాడ చేరుతానో లేదో అనుకున్నాను. అదికాస్తా ముందుగానే చేరింది మూడు గంటల లేటుతో. దాని మూలంగా అన్నం వేళ తప్పిపోయింది. ఆకలి బొత్తిగాలేదు. ఏలూరు ప్లాట్‌ఫారంమీద కాఫీ తీసుకున్నాను. వేరుగా భావించొద్దూ .." అని తగ్గు స్వరంతో పలికి సోఫాలో జారబడి అలసివున్న కళ్ళకు విశ్రాంతి నిచ్చారు సుందరమ్మగారు. క్షణాల్లో లెమన్ జ్యూస్ తయారుచేసి, "ఎండలో బాగా అవస్థపడి వచ్చారు. కనీసం నిమ్మరసమైనా తీసుకోండి" అని సుందరమ్మగారి కందించింది చిట్టమ్మ.

"రాజమండ్రిలో మనవారంతా కులాసాయేనా? చిన్ని ఎలాగుంది? ఇంటర్మీడియేట్ పరీక్షలు జరుగుతున్నాయట ఎలా రాస్తూంది?" అని క్షేమ సమాచారాల వర్షం కురిపించింది చిట్టమ్మ.

సంతృప్తికరంగావున్న చిన్నత్త జవాబులకు హర్షాన్ని వెలిబుచ్చుతూ, "పరీక్షలు కాగానే చిన్నిని పంపించండత్తయ్యా" అంటూ ప్రథమ కోరిక నుచ్చరించింది చిట్టమ్మ వదినగారిపై వున్న సుజనత్వపై గల ప్రేమానురాగాలతో.

చిన్నత్తా - కోడళ్ళ సాగిస్తున్న చనువుకు, స్నేహసంభాషణ చర్యలుచూసేసరికి శాంతమ్మ కడుపు మండిపోయింది. "ఒక్కరోజయినా నన్నీవిధంగా చూడదే! జ్యూస్ కాదుకదా? వేళకు అందించవలసిన కాఫీనీళ్ళు కూడ ఇవ్వదే - అడగకపోతే! స్వయాన నాకుపుట్టిన కొడుకు పెళ్ళామే...? దీనికి అంతయిందా" అని అనుకుంటూ కోపాన్ని దిగమ్రింగుకోలేక ఏవగింపుతో 'తువక్'మని నాలుగైదుసార్లు వుమ్మేసింది. సాయంకాలం - నిద్రవాటు ముగిసినతర్వాత "అత్తా! పిల్లలను జాగ్రత్తగా చూసుకో... మేమలా వెళ్ళివస్తాం' అని బాధ్యతను శాంతమ్మకు అప్పజెప్పి చిన్నత్తతోకలిసి బయటకు నడిచింది చిట్టమ్మ. మూతుజమూతులు నాకేస్కొని తిరుగుతున్నారు... ఎంత కాలముంటారో... దేవుడు చల్లగాచూచి నా కళ్ళు కనబడాలేగాని నేను చూడకపోతానా" అని గొణుక్కుంటూ నామమాత్రాన 'ఊ' అంది శాంతమ్మ. బజారునుండి రాత్రి తొమ్మిదిగంటలకు చీరలు . జాకెట్టుగుడ్డలతో

కుటుంబానికి గల ఏకైక చిన్నారి పిల్ల...ఆ పిల్ల పైగల మమకారంతోనూ, మీ గురుదక్షిణం యీ విధంగానైన చెల్లించుకోవచ్చును అనే ఉద్దేశ్యంతో ప్రాధేయపడుతున్నాను. అపైన మీ యిష్టం...మీ అబ్బాయిగారు మరీ మరీ పంపించ మన్నారు" అని వక్కాణించింది చిట్టమ్మ దీనవదనయై.

సానుభూతిని చూపిస్తూ అనిన కోడలు మాట లను గ్రహించి "అలాగే కానియ్" అని పలికారు సుందరమ్మగారు వ్యధా పూరిత కంఠంతో.

ఆంజనేయస్వామి దర్శన భాగ్యం లభించిన పిదప ప్రసాదం స్వీకరించి, సంతోషవదనాలతో ముప్పురు గృహోన్ముఖులైరి.

* * *

విజయవాడ మేరిస్ స్టెల్లా కాలేజీలో చేరింది. సుజనిత బి. యస్. సిలో సి. బి. జెడ్ గ్రూప్ తీసుకుంది. సుజనితకాలేజినుండిరాగానేకాఫీలుసేవించటం ఆ తరువాత కులాసాగా కాలక్షేపన చెయ్యటం వదిన మరదళ్ళకు పరిపాటయ్యింది. ఒకరోజు సాయం సమయమున "నమస్తే ఆంటీ" అంటూ హాల్లోకి వస్తూన్న యువకునికి ప్రతి నమస్కారం చెప్పి సుజనితకు పరిచయం చెయ్యసాగింది చిట్టమ్మ. ఈయన సత్యేంద్ర కుమార్..."రైల్వేలో డి. పి. అసిస్టెంట్ (డీసిల్ పవర్ అంటే మెయిల్ నడిపించే యింజన్)గా పని జేస్తున్నాడు...మా అబ్బాయే...యీ మధ్యనే షోలాపూర్ నుండి యిక్కడకు బదిలీ చేయబడ్డాడు. మన యింటికి తరచు వస్తూంటారే మీ అన్నయ్య మిత్రుడు రాధా గోపాల్, ఆఖరి తమ్ముడు."

"అలాగా" అంటూ లేచింది లోపల కెళ్ళాలని. కాని "నమస్కారమండీ" అని చేతులు జోడించిన ఆ సుందరాంగుడికి ప్రతినమస్కారము చేయకుండా వెళ్ళలేక పోయింది సుజనిత.

"మా ఆడబిడ్డ." పేరు సుజనిత, ఇక్కడే బియస్‌సి చదువు కుంటూంది" అని పరిచయోక్తులు పలికింది. చిట్టమ్మ సుజనిత వెళ్ళిన దిక్కే చూస్తున్న సత్యేంద్ర కుమార్‌తో,

'అంకుల్ ఇంట్లో లేరా? ఏదో అడగాలన్నట్లు అప్రయత్నంగా అడిగాడు సత్యేంద్ర.

"కేంప్ కెళ్ళారు నక్కా! పదిరోజులకుగాని రారు!" అని చెప్పింది చిట్టమ్మ పరధ్యానంతో వున్న సత్యేంద్ర కుమార్‌తో.

"ఏ డివిజన్ ఆంటీ"

"హుబ్లీ డివిజన్ నక్కా" అక్కడ మత్తు పానీయములు 'చీప్' అని మీ ఏ ఎమ్, ఇ నాలుగు వైన్ బాటిల్స్ తీసుకు రమ్మన్నారట".

"ఆంటీ! నేను వచ్చి వెళ్ళానని అంకుల్‌తో చెప్పండి" అంటూ లేవబోయాడు. "కాఫీలు వచ్చాయి తీసుకో నక్కా" అంటూ అందించింది చిట్టమ్మ. కాఫీలు సేవించుట ముగిసింతర్వాత "వసుందవతల - వెళ్ళొస్తా నాంటీ" అని సెలవు తీసుకొని బయల్దేరాడుసత్యేంద్ర. వెళ్తున్నసత్యేంద్ర కుమార్‌ను చూచి "ఎంత చక్కగా నడుస్తున్నాడు. అమాటలతీరు...నమ్రత...బలిష్ఠమైనశరీరసౌష్ఠవము యీ సుందర మనోహరునికి మా సుజనితకు యీడుజోడు ఎంతక్కా వుంటుంది! ఎలాగైన వీడు జంటగా ఏకంకావాలి" అని మనోనిశ్చయము చేసుకుంది చిట్టమ్మ.

సత్యేంద్ర పదిరోజుల తరువాత హాల్లోఅడుగు పెడుతూనే అన్నాడు. "ఏంటాంటీ! ఇంకారేదీ కాలేదూ? నాకు ఆఫీస్ వర్క్ ఎక్కువగా వుంది నీవు తీసుకెళ్ళరా వాళ్ళను సినిమాకు, అని ఆఫీస్‌లో కనపడి చెప్పారు. అంకుల్"

"ఎంతలో నక్కా! ఐదు నిమిషాల్లో వచ్చేస్తాం. క్విక్ చిన్నీ" అంటూ లోపలకెళ్ళింది చిట్టమ్మ అత్యానందంతో!

"ఆంటీ! మీ ఆడవాళ్ళతో ప్రయాణం తెమలదు, తర్వగా కానియ్యాలి" అంటూ తొందర పెట్ట సాగాడు సత్యేంద్ర.

"అనుకున్న కార్యం ప్రాప్తించుటకు యిదే ప్రథమ రంగం" అని తలంచి పారవశ్యముతో చాల తొందరగా టాయ్‌లెట్ అయ్యి సజనితను తొందర పెట్ట సాగింది చిట్టమ్మ.

"థియేటర్ స్వరూప్"లో సుజనిత, చిట్టమ్మ సత్యేంద్రాలు వరుసగా కూర్చున్నారు.

"వంకలేనమ్మ డొంకనుపట్టుకుని ఏడ్చిందన్న" "శాస్త్రోక్తిలా మాటిమాటికి [ప్రతీ సారి] ఏదో సాకు చెప్పుతూ బయటకు వెళ్తోంది - వస్తోంది చిట్టమ్మ.

అదను చూచి క్రీగంట చూపులు, పలుకులతో సమయమును సద్వినియోగించ సాగాడు సత్యేంద్ర. సత్యేంద్ర - సుజనితల చూపులు లీలగా కలుసుకుంటున్నాయి.

వారిని చూచి, వేసిన 'ప్లాన్' విస్తారినందుకు మనస్సులోనే అభినందించుకుంటూ, ఏమి ఎరుగనట్లు సినిమాలో లీనమైంది చిట్టమ్మ.

ఒక్కసారిగా లైట్లు వెలిగాయి. బయటకు వెళ్తున్న జనంతోపాటు కూల్‌డ్రింక్‌షాప్‌ను చేరారు ముగ్గురు. డ్రింక్స్ తీసుకొనుట పూర్తయిన తరువాత "పాప్‌కారన్ పాకెట్స్" కొనుటకు హాల్ బయటకు బయల్దేరాడు సత్యేంద్ర. వదినా మరదళ్ళు హాల్‌లోనికి ప్రవేశించారు. సత్యేంద్ర వచ్చిన తరువాత కూర్చొనుటకు సక్రమించారు. కావాలని సీటు మారి కూర్చుంది చిట్టమ్మ. సుజనిత, సంశయిస్తూ నిలబడింది. వదినమ్మను లేపి కూర్చొనుట సభ్యత కాదని, అతనేమైన అపోహపడతాడేమోనని భావించి (అయిష్టంతో) వారిరువురిమధ్యలో ఆసీనురాలైంది సుజనిత.

మొదటిపాఠాన్ని అవలంబించిన ఆంటీనిచూచి సుజనితను మరీ సన్నిహితంగాచేరి సినిమాలో క్లైమాక్స్ సీనులు వస్తున్నప్పుడు ఆపాదపడసా ఆమె చేతుల్ని స్పృశించటం.అమె ప్రేమ తీక్ష్ణతకు లోనై 'ఎక్స్‌క్యూజ్ మీ' అంటూ వేడుకోవటం - ఆమె పెదవులపై ద్యోతకమగుచూన్న చిఱునవ్వుకు ప్రతిమందహాసముచేస్తూ ప్రేమకలాపాలు సాగించాడు సత్యేంద్రకుమార్. సినిమా అయిన తరువాత ముగ్గురూ కులాసాగా కబుర్లు చెప్పుకుంటూ ఇల్లు చేరారు. ఇద్దరిని ఇంటిదగ్గర దిగబెట్టి, సుజనిత వైపు ఓరగా చూస్తూ బయలుదేరాడు సత్యేంద్ర.

గూడ్సుట్రయిన్ డి. పి. అసిస్టెంట్‌గా నెలకు నాలుగుసార్లు మద్రాస్ పోతుండేవాడు సత్యేంద్ర. ప్రతిసారి మద్రాసునుండి వచ్చినప్పుడు సుజనితపై గల మమకారంతో ఫ్రూట్స్, వేనిటీబేగ్స్ రెండూ, జాకెట్‌పీసెస్ టూ, రెండు చీరలు తెస్తూ వుండేవాడు. వాటినితెచ్చి స్వయంగా చిట్టమ్మ కందించేవాడు సత్యేంద్ర,ఈమాటు బుట్టతో యాపిల్స్ తెచ్చి ఆంటీకిచ్చాడు సత్యేంద్ర, దానికి ప్రతిగా అతనికో చీటిని అందించింది చిట్టమ్మ. సత్యేంద్ర సెలవు తీసుకొని వెళ్ళిపోయాడు. మరోచీటీవ్రాసి వాటిమీద పెట్టింది చిట్టమ్మ. కాలేజీనుండివచ్చిన సుజనితతో "అప్పుడే వచ్చేశావేం యీరోజు!" అంటూ అడిగింది.

"ఈరోజు లాస్ట్ హవర్ క్లాసు సాటరడే కదా హాఫ్‌డే కాలేజి" అంటూ చిట్టమ్మక్కకు చెప్పి లోపల కెళ్ళింది సుజనిత. "ఏంలేదూ! చిన్నీ - నక్కా యాపిల్స్ తెచ్చాడు. నీ రూమ్‌లో పెట్టాను. పిల్లలు పాడుజేస్తారు" అని విషయమును బయటపెట్టింది చిట్టమ్మ.

పైనున్న చీటిని చూచి చదివింది సుజనిత.

ప్రియమైన సుజనితకు :

ఆ రోజు సినిమాలో సంభవించిన సంఘటనతో మిలోని ఆకర్షణ శక్తికి నా మనస్సు మీ సాహచర్యమును పదే పదే కోరుతూంది. మీ ప్రేమను రాగాలకోసం విల విల్లాడుతోంది నా హృదయం. వీటిని తీసుకుని నా కొంచెం మనశ్శాంతిని కలిగిస్తావని ఆశిస్తున్నాను, నా మీద ఏ మాత్రం అదరాభిమానాలున్నా మీరు తప్పకుండా సాయంకాలము రోటరీపార్కులో కలుసుకోవాలి... అన్నీ అక్కడ సావకాశంగా మాట్లాడు కుందాం... ఇక ఉంటాను...

నిన్ను ఆరాధిస్తున్న,
సత్యేంద్ర.

వదిన యీ చీటీని చూచిందనే భావంతో వళ్ళు పటపటా కొరుకుతూ... కొంచెం చనువుగా వుంటే చాలు "ప్రేమా... పెళ్ళి" అని ఛస్తూ వుంటారు యీ మగవాళ్ళంతా" అని అరుస్తూ, చిట్టమ్మను చూచి "వదినగారూ! మీ నక్క చేసిన ప్రతాపం చూడు" అంటూ చీటీని అందించింది సుజనిత.

"ఏమైంది చిన్నీ? అసలూ సంగతేమిటి' అని చీటీని అందుకుని ఏమీ ఎరుగనట్లు చూచింది సుందరమ్మ. 'ఏ మంటూందో ఏమో' అని ఆందోళన పడ్తూన్న సుజనితను చూచి—"ఇంకేం చిన్నీ! మా నక్క నిన్ను ప్రేమించాడట — పెళ్ళి చేసుకో... అంత కంటే మంచి వరుడెక్కడ దొరుకుతాడు. క్వాలిఫికేషన్‌లో నీ కంటె తక్కువేం కాదు... ఎలక్ట్రికల్ డిప్లొమో పాసయ్యాడు" అని అతి శాంతంగా ఆహ్లాదాన్ని ప్రత్యక్ష పరుస్తూ చెప్పింది చిట్టమ్మ. సుజనిత సత్యేంద్రాల ప్రేమ వ్యవహారాలకు అడ్డుగోడలు లేక ఆ రోజు రోటరీ పార్కులో వారు...వెలిగించారో ప్రణయజ్యోతిని. ఇలానే నానాటికి వారి ప్రేమ దిన దిన ప్రవర్ధ

[మిగతా 54 వ పేజీలో]

అభివృద్ధి చేసిరి

1956 లో త్రివేంద్రములో జరిగిన జాతీయ పోటీల యందు ఫైనల్సున బొంబాయి పై 4:1 స్కోరుతో హైదరాబాద్ జట్టు గెల్చి ప్రథమ సారిగా సంతోష్ ట్రాఫీ పొందినది.

తర్వాత ఆదేసంవత్సరము మెల్బోర్న్ ఒలింపిక్ ఆటలు వచ్చినవి. మనజట్టు ఎన్నిక రహీం పర్యవేక్షణ క్రింద జరిగినది. జట్టులో గల 16 మంది ఆటగాళ్ళలోను 5 గురు హైదరాబాద్ ఆట గాళ్ళు (అజీజ్, లతీఫ్, నూర్, బలరామ్ జుల్ఫికర్) దీనితో రహీంపై విమర్శ ఎక్కువ అయినది. సెప్టెంబర్ 15 నుండి ఒక నెల రోజులు రోజుకు 4 గం॥ చొప్పున కలకత్తాలో. నవంబర్ 2 నుండి రెండు వారములు రోజుకు 3 గం॥ లు బొంబాయిలో శిక్షణ శిబిరములు నిర్వహించి మన జట్టు మెల్బోర్న్ ఆటలకు తయారుచేసిరి. తర్వాత మెల్బోర్న్‌లో నవంబర్ 20 నుండి డిసెంబర్ 7 వరకు శిక్షణ యిచ్చిరి మనజట్టు ఒలింపిక్ ఆటల యందు 3 మ్యాచీలు ఆడి అందరి ప్రశంసలు పొందినది. ఒలింపిక్ ఆటల యందు నాల్గవ స్థానము పొందినది. యిదియే మన జట్టు ఒలింపిక్ ఆటలయందు స్థానము పొందుట ప్రథమ, ఆఖరి సారి ఈ జట్టు సగటు వయస్సు 24 సం॥ లు సిగరెట్టు బీడి మొ॥ లగు వ్యసనములు జట్టులో ఎవ్వరికి లేకపోవుట విశేషము.

తిరుగు ప్రయాణములో సిడ్నీలో జరిగిన ఎగ్జిబిషన్ పోటీలో మన జట్టు గెల్చినది.

ప్రపంచ పుట్‌బాల్ సంఘ అధినేతలు సర్ స్టాన్లీ రౌస్. విల్లీ మైల్ రహీంను అభినందించిరి. డ్యూక్ ఆఫ్ ఎడింబర్గ్ (బ్రిటిష్‌రాణి భర్త) ప్రత్యేక సందేశములో రహీంను యింగ్లాండుకు ఆహ్వానించిరి.

1962 జకర్తాలో జరిగిన నాల్గవ ఆసియా ఆటల యందు రహీం తయారు చేసిన పుట్‌బాల్ జట్టు బంగారు పతకము గెల్చినది.

భారత దేశము తిరిగివచ్చిన రహీం ఆరోగ్యము కోల్పోయిరి కాన్సర్ వ్యాధి అని అనుమానింప బడెను. రహీం విశ్రాంతి తీసుకొనుటకు నిరాకరించి పుట్‌బాల్ ఆటగాళ్ళకు శిక్షణ యిచ్చుచుండిరి. ఆఖరి శ్వాస పీల్చువరకు పుట్‌బాల్ ఆటకు మన దేశములో గల భవిష్యత్తు గురించి చర్చించు చుండిరి. 1963 జూన్ 11న హైదరాబాద్‌లో పుట్‌బాల్ అభిమానులు కొన్ని వందలు మంది విలపించు చుండగా మరణించిరి. భారత పుట్‌బాల్ పురోభివృద్ధికి కారకులలో ఒకరైన రహీంను దేశము కోల్పోయినది.

మన దేశము పుట్‌బాల్ ఆటకు "(With drawn) సెంటర్ పార్వర్డు". '(Twincentre forwards, Third back system) లు రహీం పరిచయము చేసిరి. పుట్‌బాల్ ఆటగానికి ఆటయందు అభిరుచి. క్రమశిక్షణ అవసరము అని రహీం అభిప్రాయము.

తెలుగునాడ పుట్‌బాల్ అభివృద్ధికి రహీంచేసిన సేవకు గుర్తుగా యీరోజు హైదరాబాద్‌లో రహీం పుట్‌బాల్ లీగ్ (ప్రథమ డివిజన్) పోటీలు నిర్వహించుచున్నారు.

★

# పెంచిన ప్రేమే పెడదోవకు దారి

[ వ పేజీ తరువాయి]

మానము గాంచుచు పరిణయము వరకు వచ్చింది.

*

"తన కన్నకూతురు అష్టకష్టాలు పడ్తూంటే, తోడికోడలి కూతుర్ని నా కొడుకు ఇంత మంచి పొజిషన్ లో వుంచుతుందే" అనే తపనతో సుజనితను చూచి ఓర్వలేక రాజమండ్రి వచ్చింది కాంతమ్మ. పెద్ద కొడుకు దగ్గర వుంటున్న ఆమె పతి సాంబయ్యతో మంతనాలు జరిపింది.

"చిన్నీని చిన్నప్పట్నించీ ఇప్పటివరకూ తనే సాకుతుందని. నీకూతుర్ని చూపిస్తూ, వీళ్ళ నాయన ముండతో కాపురం చేస్తున్నాడని, వీళ్ళను సరిగ్గా చూడదని, 'ఆస్తి ఎక్కడ ముండకు పోతుందో' అనే భయంతో యీ పిల్ల అమ్మ ఎప్పుడూ కోర్టులకు వెళ్తూందనీ, అలా పాలనా యీ పిల్లకు సరిగ్గా జరుగదని భావించి తనే దయదలచి ఇక్కడకు తెచ్చి విద్యాబుద్ధులు చెప్పిస్తున్నాను.' అని ఇంటికి వచ్చిన వారందరికి చిట్టమ్మ చెప్తూందమ్మా...ఆ మాటలు నేను వినలేక ఓ మూల చచ్చి పడుంటానంటె నమ్ము." అంటూ కొండెములు నూరి పోసింది కాంతమ్మ తన తోడుకోడలు సుందరమ్మకు.

"నేను ఉన్నప్పుడుకూడా అలాగే చెప్పింది." అంటూ వంత పలికాడు కాంతమ్మ భర్తగారైన సాంబయ్య. దానికంటే రెండాకులు నేనే ఎక్కువ చదివానన్నట్లు.

చెప్పి ఊరుకుందా ... అదీలేదు పుల్లిగొర్లు సాగింది. అదీగాక, రెండు మూడు అబద్ధ సాక్ష్యాలు కూడ చెప్పించింది కాంతమ్మ సుందరమ్మకు.

కాంతమ్మ సాంబయ్యల మాటలను విశ్వసించి. ఇంటి గుట్టు రచ్చకీడ్చుతుందా?" అని ఎగిరి పడ్తూ పూర్వస్మృతులతో సహా గుర్తుతెచ్చి చిట్టమ్మతో వివాదం పెట్టుకున్నారు సుందరమ్మగారు సూటిపోటీ మాటలతో కయ్యం మరింతగా విజృంభించింది. కాంతమ్మ సాంబయ్యలు వార్తాహరుల్లా అక్కడ యిక్కడ పని చేయసాగారు. ఇద్దరి మధ్య నిప్పుగడ్డి వేస్తే భగ్గున మండుతూన్నట్లుంది పరిస్థితి చదువు మాన్పించి చిట్టమ్మ దగ్గర నుండి సుజనితను రాజమండ్రి తీసుకొచ్చారు సుందరమ్మగారు.

"ఫైనల్ ఇయర్ కంప్లీట్ చేసేయమ్మా' అంటూ కూతుర్ని అడిగారు సుందరమ్మ. దానికి సుజనిత అయిష్టతను వెలిబుచ్చింది.

సుజనిత ఎప్పుడూ...ఏదో ఆలోచిస్తున్నట్లుగా పరధ్యానంలో ఉండటం చూచి-"మాయదారి పోకలన్నీ నేర్పింది. బంగారంలాంటి నా కూతుర్ని ఏదో చేసింది" అంటూ చిట్టమ్మను ఆడిపోసుకున్నారు సుందరమ్మగారు. ఏకైక పుత్రిక యైన సుజనితకు బాగోగులు కోరి, కొద్దిలో తనకై 'సెటిల్' అయిన ఆస్తినంతా కట్నంగా యిచ్చే ఒప్పందంపై ఇంజనీర్ అల్లుడ్ని కుదిర్చారు సుందరమ్మగారు.

వివాహం నిశ్చయమైందని తెలిసి ప్రియుని గూర్చి బాధపడ్తూ కుమిలిపో సాగింది. తల్లితో నిజం చెప్పుటకు వెఱచి మౌనంగా వూరుకుంది సుజనిత.

సుపుత్రిక నిరసించటం చూచి, ముహూర్తం దగ్గరలో పెట్టి సివిల్ ఇంజనీర్ అయిన విజయ కుమార్‌కిచ్చి అతివైభవంగా వివాహం జరిపించారు సుందరమ్మగారు.

శోభనంగది పిండివంటలతో, వివిధ భంగిమలలో నున్న అప్సరసల నగ్నదృశ్యాలతో అత్యంత రమణీయంగా వుంది. నూతన వరుడు వధువు కొఱకై కలలుకంటూ, మల్లెల వాసనలతో మధురానుభూతి చెందుతూ ఎదురు చూస్తున్నాడు.

వదిన చేసిన ఘనకార్యమునకు ఆనందిస్తూ, ప్రియుని చర్యలూ, ఆ మధురవాక్కులు పదేపదే కళ్ళముందు, మనస్సులో మెదులాడటంతో, ఆత్మ వంచన చేసుకోలేక, మాతృమూర్తి వదిన ఆగడాలను గూర్చి చింతించి కట్టుత్రెంచుకొస్తున్న కన్నీటి ధారలను ఆపుకోలేక బోరున ఏడుస్తూ, [ఎక్కడి వాస్కో నగరము (గోవా)! ఎక్కడి రాజమండ్రి!] వాస్కోనగరమునకు బదిలీ అయిన సత్యేంద్ర కుమార్ అడ్రస్ తెలియక పోయినా, 'ఆత్మీయుణ్ణి కలుసుకోవాలి' అనేఆతృతతో ఆరోజే కట్టు బట్టలతో సుజనిత పరారి అయ్యింది.

★

# చికోరి - కొన్ని నిజాలు

[44 వ పేజీ తరువాయి]

దీనివల్ల చికోరియొక్క హానికరములగు గుణములు ఎక్కువ కాఫీ సేవించడమువల్లయని తెలియు చున్నది. అంతేగాక కాఫీ చికోరి మిశ్రమ మందు ఇది 'కెఫీన్' (Caffein) గుణమును పలచన చేయుట కుపయోగ పడును.

ప్రస్తుతము చికోరి మొక్క వాణిజ్య ఉపయోగమును బట్టి ఈ మొక్క ఆస్ట్రేలియా, బెల్జియము. ఫ్రాన్సు. దక్షిణ ఆఫ్రికా మరియు గ్రేట్ బ్రిటన్ లందు విశేషముగా పెంచబడుచున్నది.

భారత దేశమునందు ఈ 'చికోరి' మొక్క మొట్ట మొదటి సారిగా 1918 వ సంవత్సరము నందు కోయంబత్తూరులో వేర్ల కొరకు పెంచబడినది. తర్వాత దీని పెంపకము దక్షిణ భారత దేశము నందలి వివిధ ప్రాంతములలో విస్తారముగా అభివృద్ధి చెందినది. అంతేగాక ప్రస్తుతము 'ఇండియన్ చికోరి' యొక్క విత్తనములు మరియు పొడి పాశ్చాత్య దేశములకు దిగుమతి చేయుట ద్వారా ప్రతిఏటా కొన్ని మిలియన్ల రూపాయల విదేశ" ద్రవ్య మారకమును ఆర్జించు చున్నది.

★